RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4 | దినపత్రిక
సంపుటి : 3, సంచిక : 121 | ఏప్రిల్ 4, 2025 | వెల : రూ.3-00

**13 తులాల బంగారం.. 20 తులాల వెండి అపహరణ**

4లో..



## ప్రభుత్వ తీరుపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం..!

- కంచ గచ్చిబౌలి భూముల్లో ఎలాంటి పనులు చేపట్టద్దు
- ఎలాంటి చెట్లను నరకకూడదని ఆదేశాలు
- తదుపరి విచారణ ఏప్రిల్ 16కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

**వేద న్యూస్, హైదరాబాద్ :**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. హెచ్ సీయూ కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై సుప్రీంకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఈ విచారణలో ప్రభుత్వం విక్రయించాలని తలపెట్టిన భూములను గురువారం మధ్యాహ్నం మూడున్నరకు వెళ్లి సందర్శించాలి. అక్కడి వాస్తవ పరిస్థితులపై నివేదికను తయారు చేసి అందించాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించడంతో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించారు. ఈ నివేదికపై విచారించిన సుప్రీం కోర్టు అనంతరం కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వం చేపట్టిన చర్యలన్నింటీని తక్షణమే నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇందులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చింది. ఉన్న ఫలంగా ఆ భూముల్లో అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని చీఫ్ జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు.

తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని ఈసందర్భంగా సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్

మిగతా 4వ పేజీలో..





## వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదు!

### కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు

**వేద న్యూస్, డెస్క్ :**

వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీయటం ప్రభుత్వం ఉద్దేశం కాదని కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. లోక్‌సభలో ఆమోదం పొందిన వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లును-గురువారం రాజ్యసభలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ కొనసాగించారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీఏకు స్వల్ప ఆధిక్యం ఉండటం వల్ల బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఈ వక్ఫ్ బిల్లు చట్టంగా మారనుంది.కాగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రసంగిస్తూ సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తేవటం సహా సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా వక్ఫ్ బోర్డు పనితీరు మెరుగుపర్చడమే ఈ బిల్లు లక్ష్యమని చెప్పారు. ఈ బిల్లుకు మతంతో ఎలాంటి సంబంధం లేదని, ఆస్తుల నిర్వహణలో బోర్డు పనితీరు మెరుగుపర్చటమే లక్ష్యమన్నారు. అన్నివర్గాలకు చెందిన ముస్లింలను వక్ఫ్ బోర్డులోకి తేనున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. 2004లో 4.9లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72లక్షలకు పెరిగినట్లు సభ దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాల కోసమే ఈ బిల్లు తెచ్చినట్లు తెలిపారు. రక్షణ, రైల్వే శాఖల తర్వాత వక్ఫ్ బోర్డుకే అత్యధికంగా ఆస్తులు ఉన్నాయని చెప్పారు. ముస్లిం ధార్మిక వ్యవస్థ లేదా ముస్లిం ఆస్తుల నిర్వహణలో ముస్లింయేతరుల జోక్యం ఉండదన్నారు. ఆ ప్రశ్నే తలెత్తదు. వక్ఫ్ నిర్వహణలో, ఆస్తుల నిర్వహణలో వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు ఏమేం చేయొచ్చు. ముస్లింలు ఎవరైన తమ ఆస్తులను ట్రస్ట్ ద్వారా నిర్వహించాలనుకుంటే అందుకు ఎలాంటి ఆంక్షలు లేవు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ సరిగ్గా ఉందా లేదా అని పర్యవేక్షించటానికే వక్ఫ్ బోర్డు ఏర్పాటైంది తప్ప వక్ఫ్ ఆస్తులను నిర్వహించేందుకు కాదు. ప్రాథమికంగా పారదర్శకత, జవాబుదారితనం, సమర్థత వంటి మూడు అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ బిల్లు తెచ్చామని మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.



## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**వేద న్యూస్, వరంగల్ :**

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. గురువారం వరంగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ ప్రజా సేవా కార్యక్రమాలు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు సేవలు అందించే విధానం తదితర అంశాలను పరిశీలించారు. రాజీవ్ యువ వికాసం పథకం దరకాస్తు చేసుకొనుటకు యువకులకు అవసరమైన పలు రకాల ధ్రువపత్రాల జారీలో జాప్యం లేకుండా త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. ఏమైనా ఆన్లైన్ సైట్ సమస్య ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యాలయ సమీపంలో జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు అధిక రుసుము వసూలు చేస్తున్నాడని కలెక్టర్ దృష్టికి ప్రజలు తీసుకురాగా నేరుగా నిర్వాహకునితో మాట్లాడి సరసమైన రుసుము వసూలు చేయాలని ఆదేశించారు.

## సన్నబియ్యంపై క్రెడిట్ వార్

వివరాలు 2లో..

## జీతాలు రేపొస్తాయ్.. మాపొస్తాయ్..!

- అధికారుల వింత సమాధానం
- బయటికి చెప్పుకోలేక లోపల దాచుకోలేక కార్మికుల కృంగుబాటు
- పూట గడవక పస్తులు ఉండే పరిస్థితి
- రోజురోజుకు అప్పుల్లో కూరుకు పోతున్న గ్రామపంచాయతీ దినసరి కార్మికులు

**వేద న్యూస్, కమలాపూర్ :**




హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ పంచాయతీ అవసరాల నిమిత్తం దినసరి కూలీ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ వారు కొంతమందిని పనిలోకి తీసుకున్నారు. గ్రామపంచాయతీ అధికారులు సూచించిన విధంగా కార్మికులు పనులను యధావిధిగా చేస్తూ వస్తున్నారు. అయితే గత ఆరు నెలల నుండి చేసిన పనికి వేతనం చెల్లించకపోయేసరికి పిల్లల చదువులు, రోజువారీ ఖర్చులు మొత్తంగా కుటుంబ పోషణ భారమై ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉండి మానసికంగా కృంగిపోతున్నారు. అధికారులకు తమ మొరను వినిపించుదామని ఎన్నిసార్లు వెళ్లిన రేపొస్తాయ్! మాపోస్తాయ్! అని అధికారులు సమాధానం ఇస్తున్నారు తప్ప వేతనం వచ్చింది లేదని దిగులు చెందుతున్నారు. వేతనాలు ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేద్దామంటే కూలి పని చేసుకుని బ్రతికే తమని ఎక్కడ పనిలో నుంచి తీసేస్తారో అని భయపడుతూ, ఒకవేళ పనిలో నుంచి తీసేస్తే తమకు ఉన్న ఉపాధి కాస్త పోతుందేమో అని బిక్కు బిక్కు మంటూ భయపడుతూ తమలో తామే మానసికంగా కుంగిపోతున్నట్లు తెలుస్తోంది. పూట గడవక ఇరుగుపొరుగు వారి నుంచి అప్పులు తెచ్చి తమ కడుపు నింపుకుంటూ, పిల్లల కడుపు నింపుతూ కొన్నిసార్లు కొన్ని పూటలు ఉపవాసాలు ఉండి కూడా

మిగతా 4వ పేజీలో..

## విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులు అప్రజస్వామికం

### హెచ్‌యూసీ భూముల వేలం ఆపాలి

**వేద న్యూస్, సుబేదారి :**



సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాటి చార్జిను నిరసిస్తూ 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వెయ్యొద్దంటూ డిమాండ్ చేస్తూ మంత్రి ఇంటిని శాంతియుతంగా ముట్టడించి నిరసన తెలియజేస్తున్న విద్యార్థి నాయకులను హడావిడిగా అరెస్టు చేసి నిర్బంధించడం అప్రజాస్వామీకం అని వారిని వెంటనే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. అరెస్టు అయిన విద్యార్థి నాయకులను మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్,సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సిపిఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, సిపిఐ రాష్ట్ర నాయకులు శిరబోయిన కరుణాకర్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ పలు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి రాష్ట్రాన్ని రణరంగంగా మారుస్తున్నారని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం రేవంత్ రెడ్డి అహంకారానికి పరాకాష్ట అని ప్రభుత్వ భూములతో పాటు పర్యావరణాన్ని, ప్రకృతిని ముందు తరాలకు అందించాల్సిన ప్రభుత్వం తన కొమ్మను తానే నరుక్కున్న విధంగా హెచ్ యూసీ 400 ఎకరాల భూములను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేయడం దుర్మార్గమైన చర్యని మండిపడ్డారు. వెంటనే భూముల వేలాన్ని ఆపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్ యూసీ విద్యార్థులతో పాటు తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.



## ప్రశంస పత్రాన్ని అందుకున్న మున్సిపల్ కమిషనర్

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

ఆస్తి పన్ను వసూలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 10 మున్సిపాలిటీలలో మెట్‌పల్లి మున్సిపాలిటీకి అవార్డ్ ప్రశంసా పత్రం కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగినది.

2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తి పన్ను వసూలులో మెట్ పల్లి మున్సిపాలిటీ రూ3.94 కోట్లకు గానూ రూ3.50 కోట్లు వసూలు చేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గానూ ఎంసిహెచ్ఆర్‌డి హైదరాబాద్‌లో జరిగిన సమావేశ కార్యక్రమంలో కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, శ్రీదేవి చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ మోహన్ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగినది.

## ఇంకా ఉంది..

- బీజేపీ చీఫ్ విషయంలో ఆచితూచి అడుగులు
- ఆరునెలల పాటు సైలెంట్‌గా ఉండడమే బెటర్ అంటున్న నేతలు

వివరాలు 3లో..

## చర్లభూత్కూరు లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్

కరీంనగర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్ గ్రామంలో ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధనవంతుడు పేదవాడు ఒకే రకమైన భోజనం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు దండుకున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ పేదలకు పట్టెడన్నం పెట్టాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, కాంరెడ్డి రాంరెడ్డి, నరేష్ రెడ్డి, నారాయణ గౌడ్, ఆర్ఐ లు కనుకరాజ్, వాస్తవిక్ గౌడ్, తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్, ప్రశాంత్ రెడ్డి, డీలర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్‌లో ఘోర ప్రమాదం

గాంధీనగర్ : గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బాణసంచా తయారీ కేంద్రంలో ఒక్కసారిగా భారీ పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో బాణసంచా పేలడంతో ఆ తయారీ కేంద్రం స్లాబ్ కూలిపోయింది. దీంతో దాని కింద పనిచేస్తున్న కార్మికులు కొందరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఇంకొందరు భవనం కూలిన శిథిలాల కింద చిక్కుకున్నారు. మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరగ్గా.. సమాచారం అందుకున్న ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానిక అధికారుల బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారుగుజరాత్‌లోని బనస్కాంతా జిల్లాలోని దీసా ఇండస్ట్రీయల్ ఏరియాలో ఉన్న బాణసంచా తయారీ కేంద్రంలో ఈ ప్రమాదం సంభవించినట్లు ఆ జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ వెల్లడించారు. పేలుడు ధాటికి బిల్డింగ్ స్లాబ్ కుప్పకూలడంతో ప్రమాదం మరింత తీవ్రం అయిందని వెల్లడించారు. ఇప్పటివరకు 10 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. గాయపడిన వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా.. మరికొందరు ఇంకా భవనం కూలిన శిథిలాల కింద చిక్కుకున్నారని వివరించారు. మరికొంతమంది అక్కడ చిక్కుకుపోయినట్లు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నేహా పాంచల్ తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం...

### - మండల అధ్యక్షుడు టి. సుబ్బారావు...

డుంబ్రిగుడ : ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఓ వరమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు టి. సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలోని లబ్ధిదారుల ప్రతి ఇంటింటి కెళ్ళి ప్రభుత్వం అందించిన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతినెల 1వ తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని చెప్పారు. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరస్రాయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలి


విశాఖపట్నం:విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అపాలని, సొంత గనులు కేటాయించాలని కోరుతూ విశాఖ జీవీఎంసీ వద్ద అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జేఏసీ ధర్నాకు దిగింది. ప్లాంట్ ప్రవేటికరణకు వ్యతిరేకం జరుగుతున్న ఉద్యమం నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భం గా జేఏసీ నాయకులు ధర్నా చేప ట్టారు. కాం ట్రాక్ట్ కార్మికుల తొలగింపు ఆపాలని ఈ సందర్బంగా జేఏసీ నేతలు డిమాండ్ చేశారు..

## వడగాలుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాయచోటి : అన్నమయ్య జిల్లా ప్రజలందరూ వడగాలుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారే ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం జిల్లా ప్రజలకు సూచించారు .ప్రజలు మధ్యాహ్నం పూట బయటకు రాకుండా ఉండాలని, పళ్ళ రసం, కొబ్బరినీరు, ఉప్పు కలిపిన నీరు ఎక్కువగా తాగాలని సూచించారు. వడగాలుల నుండి సంరక్షించుకునేందుకు టోపీ ధరించాలని లేదా గొడుగును ఉంచుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల ఏర్పాటు చేసే చలివేంద్రాలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలల గ్రామీణ ఉపాధి కల్పన ప్రణాళికలోని పంచ ప్రాధాన్యాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా ప్రజలకు సూచించారు. రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిడి డ్వామా వెంకటరత్నంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఏప్రిల్, మే, జూన్ నెలల ఉపాధి కల్పన ప్రణాళికలోని పంచ ప్రాధాన్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాల అభివృద్ధిలో భాగంగా అతి ముఖ్యమైన ఐదు అంశాలైన 1) పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టుట, 2) లక్ష్యం మేరకు సేద్యపు నీటి కుంటల నిర్మాణం పూర్తి చేయుట 3) పంట కాలువల పూడిక తీయుట 4) సాగునీటి చెరువుల పూడిక తీయుట 5) సగటు వేతనం రోజుకు కనీసం 300 రూపాయలు ఉండేలా చూడడం అనే ఐదు అంశాలు లక్ష్యంగా ఏప్రిల్, మే, జూన్ నెలల ఉపాధి కల్పన ప్రణాళికను రూపొందించామన్నారు. పశువుల నీటి తొట్టెల నిర్మాణంలో. పశువులకు నీటి తొట్టి పనులను నీటి వసతి ఉన్న ప్రదేశం లో నిర్మించడం, పశువుల రాకపోకలకు మరియు మందగా చేరుటకు అణువుగా ఉన్న ప్రదేశంలో నీటి తొట్టెలను నిర్మించడం, పశువులకు నీటి తొట్టి పనులను ఏప్రిల్ ఒకటవ తేదీన ప్రారంభించడం, ఈ నీటి తొట్టి నిర్మాణ పనులను ఏప్రిల్ 10వ తేదీలోగా పూర్తి చేయడం, తదుపరి పశుపక్షాదులకు నీటి తొట్టి పనులు అందుబాటులోకి తీసుకురావడం ఉంటాయన్నారు. సేద్యపు నీటి కుంటలు కార్యక్రమంలో జిల్లా లేదా మండలంలో సేద్యపు నీటి కుంటలను లక్ష్యం మేరకు పూర్తి చేయడం, కనీసం 20 శాతం కూలీలు సేద్యపు నీటి గుంటల పనులకు హాజరు అగునట్లు చూడడం, త్వరిత గతిన ఇన్ లెట్ అవుట్ లెట్ మరియు సిల్ట్ ట్రాప్ పనులను పూర్తి చేయడం, అవుట్లెట్ పనులకు మెటీరియల్ నిమిత్తం లేకుండా త్వరిత గతిన పూర్తి చేయడం వంటి పనులు ఉంటాయన్నారు. పంట కాలువల పూడిక తీయుట లో భాగంగా. పంట కాలువ పనులకు సంబంధించి అవసరాన్ని బట్టి పనులు చేయించడం, మూడు సంవత్సరాల కాల వ్యవధి పాటించడం, కూలీలకు పూర్తి దినసరి వేతనానికి తగినట్లు మార్కింగ్ ఇచ్చి పని చేయించడం, నీటిపారుదల ఉన్న సమయంలో కాలువ పనులను చేపట్టకుండా ఉండడం, వర్షాకాలం వచ్చే లోపు వంటకాలువ పనులను పూర్తి చేయడం వంటి పనులు ఉంటాయన్నారు. చెరువుల లేదా కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచుటలో భాగంగా విస్తృత స్థాయిలో కూలీలకు పని కల్పించడం, చెరువు లేదా కుంటలను వాటి అసలు సామర్థ్యం ఉండే విధంగా పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దినసరి వేతనం కనీసం 300 రూపాయలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్నమయ్య జిల్లా ప్రజలందరూ ఈ పంచ ప్రాధాన్యాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. వేసవిలో పశువుల దాహార్తిని తీర్చడానికి గ్రామాలలో నీటి తొట్టెల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. మంగళవారం సంబేపల్లి మండలం నాగిరెడ్డి పల్లెలో పశువుల తాగునీటి తొట్టె నిర్మాణానికి మరియు సేద్యపు నీటి కుంట ఫారం పాండ్ నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు.

# తెలంగాణ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా మారిన ఉస్మానియా యూనివర్సిటీ పోరాటాలు అందరికీ తెలిసిందే. ఓయూ కేంద్రంగా ఏళ్లతరబడి విద్యార్థులు చేసిన నిరసనలు ,ఆందోళనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే కదిలించిన ఘటనలు తెలిసిందే. అంతెందుకు తెలంగాణ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటూ అప్పట్లో చేసిన ప్రకటనతో ఓయూ ఒక్కసారిగా భగ్గుమంది. ఆ మంటలు ఏకంగా కేంద్ర నిర్ణయాన్ని పునరాలోలించే పరిస్థితికి తీసుకెళ్లింది. తెలంగాణ ఏర్పాటు చేయక తప్పని పరిస్థితికి తీసుకొచ్చింది ఓయూలోని ఆందోళనలు, నిరసనలు అంతలా చరిత్ర సృష్టించాయి. విద్యార్థి ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన ఓయూలో ఇప్పుడు నిరసనలు,ఆందోళనలు చేయొద్దు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టడంపై ఇప్పటికే విద్యార్థి సంఘాలు భగ్గుమంటూ, ప్రతీ రోజూ నిరసనలు చేస్తుంటే.. తాజాగా మావోయిస్టు పార్టీ తీవ్రంగా స్పందించింది. ఓయూలో నిర్బంద ఆంక్షలు, హెచ్ సీయూలో భూముల వేలం ప్రక్రియ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. యూనివర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పథకాన్ని రూపొందించారని అందులో భాగంగానే యూనివర్సిటీలో ఘోరమైన నిరంకుశ పాలన కొనసాగుతున్నదని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో తాజాగా లేఖ విడుదల చేయడం కలకలం రేపుతోంది. పాలకుల విధానాల వలన గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఈరోజు విడుదల చేసిన లేఖలో మావోయిస్టు పార్టీ ధ్వజమెత్తింది. రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధతను పట్టించుకోకుండా 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెడుతున్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే



వారి గొంతును నొక్కేస్తున్నారని మండిపడింది. నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ కనీస పౌర స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించింది మావోయిస్టు పార్టీ. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేయకూడదని ఈ నెల 13న ఓయూ రిజిస్ట్రార్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన వారినీ కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించిందని, యూనివర్సిటీల్లో విద్యార్థుల పోరాటాలను అణిచివేయడానికి ఈ నిషేదాజ్ఞలు విధించారని ఆరోపించింది. ఓయూలో ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యల రాజ్యాంగ విరుద్ధం అని అప్రజాస్వామికం అని ధ్వజమెత్తింది. ఇలాంటి నిరంకుశత్వ చర్యలు దేశ భవిష్యత్తు ను నాశనం చేస్తాయని పేర్కొంది. విద్యను ప్రైవేట్ పరం చేసిన కార్పొరెట్లకు అప్పగించడానికే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని పేర్కొంది. ఓయూ యునివర్సిటీ విద్యార్థులు నిజాం మొదలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారని దేశ రాజకీయాల్లో తెలంగాణ సామాజిక, రాజకీయ ఆర్థిక పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నారు. విద్యార్థులు కేవలం సమస్యలకే పరిమితం కాలేదు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి అనేక త్యాగాలు చేశారని లేఖలో ప్రస్తావించింది. నేడు చాలా మంది అనుభవిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక ఫలాలన్నీ విద్యార్థులు చేసిన వీరోచిత పోరాటాల ఫలితమేనని, కానీ నేడు దోపిడీ పాలక వర్గాలు మాత్రం దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల ప్రయోజనాలను రక్షించడమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ధ్వజమెత్తింది. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వం విధించిన నిర్బంధ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈ ఆంక్షలను ఎత్తివేసే వరకు విద్యార్థులంతా ఐక్యంగా పోరాడాలని ఈ లేఖలో మావోయిస్టు పార్టీ పిలిపునిచ్చింది.

# బెట్టింగ్ యాప్స్‌పై పోరాటం...

హైదరాబాద్ : బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేశారని పలువురు సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ పై తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వీరిలో కొంతమంది విచారణకు హాజరయ్యారు.. మరి కొంతమంది విదేశాలకు వెళ్లిపోయారు. విచారణకు హాజరైన వారి స్టేట్మెంట్లను పోలీసులు రికార్డు చేసుకున్నారు.. సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ చాలామంది తమ బెట్టింగ్ యాప్స్ కు అనవసరంగా ప్రమోషన్ చేసామని.. అందులో ఉన్న అసలు విషయాలు మాకు తెలియవని పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేసిన వారిపై తెలంగాణ పోలీసుల కంటే ముందు సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్, టూరిస్ట్ వ్లాగర్ నా అన్వేషణ అన్వేష్ ఒక యుద్ధమే ప్రకటించాడు. బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశాడు. ఆ మధ్య తెలంగాణ ప్రాంతానికి చెందిన భయ్యా సన్నీ యాదవ్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన నా అన్వేషణ అన్వేష్.. సినీ కమెడియన్ అలీని కూడా వదలలేదు. అలీపై నా అన్వేషణ అన్వేష్ తీవ్రస్థాయిల విమర్శలు చేశాడు. వందల సినిమాలు చేసిన వ్యక్తి డబ్బుల కోసం కక్కుర్తి పడి ఇలాంటి యాప్స్ కు ప్రమోషన్ చేయడం ఏంటని మండిపడ్డాడు. ఇప్పుడు తాజాగా ఒకప్పటి టీవీ యాంకర్.. తీన్మార్ వార్తలు తో ప్రాచుర్యం పొందిన సావిత్రి అలియాస్ శివ జ్యోతి పై విమర్శలు చేయడం మొదలుపెట్టాడు..సావిత్రి అలియాస్ శివ జ్యోతి ఒకప్పుడు ఓ చానల్లో తీన్మార్ వార్తలకు ప్రజెంటర్ గా వ్యవహరించేది.. ఆ తర్వాత కొంతకాలానికి మరో ప్రముఖ ఛానల్లోకి వెళ్లిపోయింది. అనంతరం ఆమెకు సోషల్ మీడియాలో విపరీతమైన పాపులారిటీ వచ్చింది. బిగ్ బాస్ టీవీ షోలో కూడా పాల్గొంది. రీచ్ పెరగడంతో సోషల్ మీడియాలో కూడా విపరీతమైన హైప్ వచ్చింది. సొంతంగా వీడియోలు చేయడం మొదలుపెట్టింది. భర్త గంగూలితో కలిసి ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వీడియోలను వ్లాగ్ రూపంలో తన యూట్యూబ్ ఛానల్ లో పోస్ట్ చేయడం మొదలుపెట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అలియాస్ బిఆర్ఎస్ కు అనుకూలంగా ప్రచారం చేసింది. గులాబీల జెండాలమ్మ అనే పాటకు డ్యాన్స్ చేసి సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. అయితే శివ జ్యోతి ఆ మధ్య కొన్ని బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేసింది. అయితే వాటినే ఇప్పుడు నా అన్వేషణ అన్వేష్ ప్రధానంగా ప్రశ్నిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేయడం వల్లే శివ జ్యోతి భారీగా సంపాదించారని.. హైదరాబాదులో ఖరీదైన ఫ్లాట్ ఉందని.. మహ బూబ్ నగర్ జిల్లాలో హైవే పక్కన భూమి కూడా కొనుగోలు చేశారని.. నా అన్వేషణ అన్వేష తన వీడియోలో ఆరోపించాడు.. అయితే నా అన్వేషణ అన్వేష్ చేసిన వ్యాఖ్యలను కొంతమంది సమర్థిస్తుండగా.. మరి కొంతమంది విమర్శిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రభుత్వం నిషేధిస్తే.. సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ ఎందుకు ప్రచారం చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ముందుగా ప్రభుత్వాన్ని నిలదీయాలని.. ఆ తర్వాతే సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ జోలికి రావాలని సూచిస్తున్నారు. " వారేం అన్యాయం చేయలేదు. ఇంకొకరిని మోసం చేయలేదు. తమకు ఉన్న పాపులారిటీ కి తగ్గట్టుగానే మాట్లాడారు.

## లక్ష్మీపార్వతికి హైకోర్టులో ఎదురుదెబ్బ

విజయవాడ : వైఎస్సార్‌సీపీ నేత లక్ష్మీపార్వతికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బసవతారకం ట్రస్టుకు మేనేజింగ్ ట్రస్టీగా తనను నియమించాలని కోరుతూ 2009లో దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. 1995 నవంబర్ 18న ఎన్టీ రామారావు రాసిన సప్లిమెంటరీ విల్లుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దిగువ కోర్టు చట్ట ప్రకారం వ్యవహరించలేదని కోర్టు తెలిపింది. సప్లిమెంటరీ విల్లును నిరూపించే క్రమంలో సిటీ సివిల్ కోర్టు సరైన పద్ధతిలో వెళ్లలేదని హైకోర్టు స్పష్టం చేసింది. విల్లుపై సంతకం చేసిన సాక్షి జె. వెంకటసుబ్బయ్య వారసుడు జె.వి. ప్రసాద్‌రావును సాక్షిగా దిగువ కోర్టు గుర్తించింది. 2018లో దిగువ కోర్టు ఈ ఆదేశాలు జారీ చేయగా.. తాజాగా దీనిని హైకోర్టు కొట్టివేసింది. వెంకటసుబ్బయ్య, వై. తిరుపతిరావుకు సమన్లు ఇవ్వకుండా వారి వారసులను సాక్షులుగా స్వీకరించడం చెల్లదని హైకోర్టు తెలిపింది. వారు చనిపోయినట్లు ఎలాంటి ఆధారాలు లేవని.. విల్లుపై సాక్షి సంతకం చేసిన వెంకట సుబ్బయ్య మరణించినట్లు నోటి మాట ద్వారా తెలుసుకుని ఆయన కుమారుడు జె.వి. ప్రసాద్‌రావును సాక్షిగా గుర్తించడం సరికాదని తెలంగాణ హైకోర్టు అభిప్రాయపడింది1995లో రామారావు రాసినట్లు చెబుతున్న సప్లిమెంటరీ విల్లు ప్రకారం బసవతారకం ట్రస్టుకు తనను మేనేజింగ్ ట్రస్టీగా నియమించాలని లక్ష్మీపార్వతి 2009లో సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.. సప్లిమెంటరీ విల్లులో సంతకం చేసిన వెంకట సుబ్బయ్య చనిపోవడంతో ఆయన కుమారుడు ప్రసాద్‌రావును సాక్షిగా గుర్తించాలని లక్ష్మీపార్వతి కోరారు. తన తండ్రి వెంకట సుబ్బయ్య మరణించారని.. అలాగే రామారావు విల్లు రాసిన విషయం నిజమేనని.. తన తండ్రి తనకు సమాచారం ఇచ్చినట్లుగా ప్రసాద్‌రావు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. దీంతో దిగువ కోర్టు ప్రసాద్‌రావును విచారించేందుకు అంగీకరించింది. అయితే, ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ బసవతారకం ట్రస్ట్, నందమూరి బాలకృష్ణ, నందమూరి హరికృష్ణలు హైకోర్టులో సివిల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కొట్టివేసింది.

# సన్నబియ్యంపై క్రెడిట్ వార్

హైదరాబాద్ : తెలంగాణలో పేదల కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంపై రాజకీయ వివాదం రేగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా హుజూర్‌నగర్‌లో ప్రారంభించారు. 'పేదలు కూడా శ్రీమంతుల్లా సన్న బియ్యం తినాలనే ఆలోచనతో ఈ పథకం తెచ్చామని' ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రేషన్ షాపుల విధానం, బియ్యం సరఫరా పథకాలు మొదలయ్యాయని, గతంలో సీఎం కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి) రూ.90 పైసలకే కిలో బియ్యం ఇచ్చారని రేవంత్ గుర్తు చేశారు. ఈ పథకం చరిత్రలో నిలిచిపోతుందని, భవిష్యత్‌లో ఎవరు అధికారంలోకి వచ్చినా దీన్ని కొనసాగించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్.. శ్రీమంతుల తరహాలో పేదలు కూడా సన్నబియ్యం తినాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ఎన్టీఆర్ కంటే ముందు కాంగ్రెస్ సీఎం కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి పేదలకు రూపాయి 90 పైసలకే కిలో బియ్యం ఇచ్చే పథకాన్ని ప్రారంభించారన్నారు సీఎం రేవంత్. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ ఈ పథకాన్ని కొనసాగించారని తెలిపారు. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు సీఎం రేవంత్. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని.. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం తెచ్చామని సీఎం రేవంత్ తెలిపారు. సోనియాగాంధీ ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారని కామెంట్ చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పథకంలోని మెజార్టీ ఖర్చు భరిస్తోంది కేంద్రమే అన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. ఒక్కో కిలోకు రూ.40లు కేంద్రం చెల్లిస్తోందన్నారు. సన్న బియ్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై కిలోకు పడే భారం 10 మాత్రమేనన్నారు. రేషన్ షాపుల్లో కనీసం మోదీ ఫోటో కూడా పెట్టడం లేదన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు కేంద్రం ఎంత ఖర్చు చేస్తోంది.. రాష్ట్రం ఎంత ఇస్తోందనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. పేదలకు బియ్యం పంపిణీ సహా ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ వరకు అన్ని పథకాలు కాంగ్రెస్ హయాంలోనే మొదలయ్యాయని కాంగ్రెస్ చెబుతుంటే.. ఈ పథకం అమలు కోసం కేంద్రమే ఎక్కువ ఖర్చు చేస్తోందని బీజేపీ అప్పుడే కౌంటర్ ఇవ్వడం స్టార్ట్ చేసింది. దీంతో రాబోయే రోజుల్లో ఈ అంశంపై రెండు పార్టీల మధ్య మరింతగా మాటల యుద్ధం కొనసాగే అవకాశం ఉందనే చర్చ మొదలైంది. సోనియా గాంధీఆహార భద్రతా చట్టం కోసం చేసిన కృషిని కూడా ఆయన కొనియాడారు. అయితే, ఈ పథకం క్రెడిట్‌ను కాంగ్రెస్ తీసుకోవాలని చూస్తుండగా, బీజేపీ దీనికి కౌంటర్



ఇచ్చింది. కేంద్రమంత్రి బండి సంజయ్ 'సన్న బియ్యం పథకంలో ఎక్కువ ఖర్చు కేంద్రమే భరిస్తోంది.

కిలోకు రూ.40 కేంద్రం ఇస్తుండగా, రాష్ట్ర భారం కేవలం రూ.10 మాత్రమే' అని పేర్కొన్నారు. రేషన్ షాపుల్లో ప్రధాని మోదీఫోటో కూడా పెట్టడం లేదని, పేదల కోసం కేంద్రం చేస్తున్న ఖర్చును ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈ వాదనతో బీజేపీ పథకంలో తమ వాటా ఎక్కువగా ఉందని నొక్కి చెబుతోంది. కాంగ్రెస్ మాత్రం, బియ్యం పంపిణీ నుంచి సన్న బియ్యం వరకు అన్ని పథకాలు తమ హయాంలోనే మొదలయ్యాయని, పేదల ఆకలి తీర్చడం తమ లక్ష్యమని చెబుతోంది. దీంతో ఈ అంశంపై రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ వివాదం మరింత రాజకీయ రంగు పులుముకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. మంగళవారం నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. వానాకాలంలో కొనుగోలు చేసిన సన్న వడ్లను సీఎంఆర్ కింద మిల్లులకు ఇచ్చిన ప్రభుత్వం, అందులో సగం బియ్యాన్ని జిల్లా గోదాములకు తరలించింది. ఏప్రిల్ కోటా కోసం ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు సరఫరా ఇప్పటికే మొదలైంది.

# కాంగ్రెస్ పరువు మళ్లీ పాయె

హైదరాబాద్ : కానీ నేటి కాలంలో రాజకీయ నాయకులు ఏమాత్రం తగ్గడం లేదు. పోటాపోటీగా విమర్శలు చేసుకుంటున్నారు. హో రాహోరిగా తిట్టుకుంటున్నారు. మరీ దారుణంగా వ్యక్తిగత విషయాలను కూడా బయట పెట్టుకుంటున్నారు. దీనివల్ల రాజకీయాలు అంటేనే ఏవగింపు కలుగుతున్నది. రాజకీయ నాయకులు అంటేనే చులకన భావం ఏర్పడుతోంది. అయితే సోషల్ మీడియా వినియోగం విపరీతంగా ఉన్న నేటి రోజుల్లో.. బూతులకు కొదవలేదు. అడ్డగోలుగా మాట్లాడే మాటలకు కొదవలేదు. అందువల్లే నాయకులు తగ్గేది లేదు అన్నట్టుగా బూతులు మాట్లాడుకుంటున్నారు. గురివింద తన నలుపు తాను ఎరగదన్నట్టుగా.. ఒకరి బూతులను మరొకరు మీడియా సమావేశంలో పెట్టుకుంటూ.. తాము సుద్దపూసలమని చెప్పుకుంటున్నా. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఆ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విలేకరుల సమావేశం నిర్వహించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎన్నిసార్లు బూతులు తిట్టారో.. ఎన్నిసార్లు విమర్శించారు వివరించే ప్రయత్నం చేశారు వెంకట్. అందులో భాగంగా ట్యాబ్ లో స్టోర్ చేసిన కేటీఆర్ మాటలను వీడియోల రూపంలో చూపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను కూడా మీడియా ప్రతినిధులకు బల్మూరి వెంకట్ వినిపించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం బల్మూరి వెంకట్ మాట్లాడిన మాటలలో కొన్నిటిని మాత్రమే సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం మొదలుపెట్టింది. కేటీఆర్ అన్న మాటలు వినిపించబోయి.. రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల తాలూకా వీడియోలను చూపించారని ప్రచారం చేయడం ప్రారంభించింది. నేటి సోషల్ మీడియా రోజుల్లో నిజం కంటే అబద్ధానికే ప్రచారం ఎక్కువ. అబద్ధానికే రీచ్ ఎక్కువ కాబట్టి అలానే జరుగుతోంది. కానీ ఇక్కడ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం రెస్పాండ్ అయ్యే సమయంలో పే జరగాల్సిన నష్టం జరుగుతుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేసుకోవాలి. ఇలాంటి కౌంటర్లకు రీకౌంటర్ కూడా ఇవ్వాలి.

లేకపోతే అబద్ధాలే నిజమైపోతాయి. అసత్యాలే యదార్థాలుగా మారిపోతాయి. తర్వాత గొంతు చించుకొని విలేకరుల సమావేశం నిర్వహించినా పెద్దగా ఉపయోగముండదని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. " కేటీఆర్ చేసిన విమర్శలకు సంబంధించిన వీడియోను ముందుగా వెంకట్ మీడియా ప్రతినిధులకు చూపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వినిపించారు. కానీ ఇక్కడ సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి అనుకూల ట్విట్టర్ ఐడీలలో రేవంత్ మాట్లాడిన మాటలు మాత్రమే ప్రధానంగా చూపించారు. తద్వారా కేటీఆర్ చేసిన విమర్శలకు బదులుగా రేవంత్ రెడ్డి మాట్లాడిన బూతులోనే కాంగ్రెస్ నాయకులు మీడియా ప్రతినిధుల సమక్షంలో చూపించారు.

## చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి : చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం 9 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ దేవేంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ హరి బాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఏప్రిల్ 6న ధ్వజారోహణం : ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 8 నుండి 9 గంటల మధ్య ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఏప్రిల్ 10వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు హనుమంత వాహనంపై స్వామివారు విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటల వరకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఏప్రిల్ 12వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. రూ.750/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఏప్రిల్ 14వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సర్లకు, చక్రత్తాళ్వార్‌కు వసంతోత్సవం నిర్వహించనున్నారు. తరువాత ఉదయం 10 నుండి 10.30 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు.

# హెచ్‌సీఏ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్




హైదరాబాద్ : హెచ్ సీఏ వర్సెస్ ఎస్ ఆర్ హెచ్. ఇది క్రికెట్ అభిమానులకు కాస్త కష్టంగా ఉండొచ్చు కానీ.. రియాల్టీలో మాత్రం ఇదే జరుగోతంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ? సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య ఫ్రీపాస్ విషయంలో పెద్ద ఎత్తున వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. అసలు వివాదమేంటో చూస్తే.. హెచ్ సీఏ అధికారులు ఉచిత టికెట్ల కోసం బెదిరింపులు, ఒత్తిడి చేస్తున్నారని, గత రెండేళ్లుగా ఈ సమస్యలు కొనసాగుతున్నాయని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. మార్చిన 27న కూడా గొడవ జరిగినట్లు తెలుస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా హెచ్ సీఏ ఫ్రీపాస్‌ల విషయంలో గొడవ చేసిందని.. మ్యాచ్‌కు ముందు ఒక కార్పొరేట్ బాక్స్‌ను హెచ్ సీఏతాళం వేసిందని, అదనపు టికెట్లు ఇవ్వకపోతే తెరవమని బెదిరించిందని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. ఇలాంటి గొడవలు కంటిన్యూ అయితే.. తమ హోమ్‌గ్రౌండ్‌ను వేరే వేదికకు తరలిస్తామని ఎస్ ఆర్ హెచ్ వార్నింగ్ ఇస్తోంది. ఈమేరకు హెచ్ సీఏ కు మెయిల్ కూడా పంపినట్లు సమాచారం. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి, బీసీసీఐకు కూడా ఫిర్యాదు చేస్తామని ఆమెయిల్‌లో ఎస్ఆర్‌హెచ్ హెచ్చరించినట్లు వార్తలొచ్చాయి. కానీ హెచ్ సీఏ వెర్షన్ మరోలా ఉంది. అసలు ఫ్రీపాస్‌ల విషయంలో తామెవరినీ బెదిరించలేదని.. ఎస్ ఆర్ హెచ్ నుంచి ఎలాంటి అధికారిక ఈ-మెయిల్ రాలేదని, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదంటోంది. అసలు ఈ-మెయిల్ నిజంగా లీక్ అయిందా? లేక ఎస్ ఆర్ హెచ్ దీన్ని బహిర్గతం చేసి హెచ్ సీఏ పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసిందా? అన్న ప్రశ్నలూ తలెత్తుతున్నాయి. అయితే ఇవన్నీ ఫేక్ మెయిల్స్ అన్నది హెచ్ సీఏ వాదన. మామూలుగా హెచ్ సీఏ తో ఒప్పందం ప్రకారం స్టేడియం సామర్థ్యంలో 10%.. అంటే సుమారు 3,900 టికెట్లు ఉచితంగా ఇస్తున్నారు. ఇందులో ఈ12ం కార్పొరేట్ బాక్స్‌లో 50 సీట్లు ఉన్నాయి.కానీ ఈ సీజన్‌లో ఆ బాక్స్ సామర్థ్యం 30 సీట్లేనని, అదనంగా 20 సీట్లు మరో బాక్స్‌లో ఇవ్వాలని కోరింది.ఎస్ ఆర్ హెచ్ ఈ అదనపు డిమాండ్‌ను నిరాకరించడంతో, హెచ్ సీఏ మార్చి 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ రోజున ఈ3 బాక్స్‌ను తాళం వేసిందని, అదనపు టికెట్లు ఇవ్వకపోతే తెరవమని బెదిరించిందని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. గత రెండేళ్లుగా ఇలాంటి సమస్యలు కొనసాగుతున్నాయని, ఇక సహించలేమని ఎస్ ఆర్ హెచ్. హెచ్ సీఏ ట్రెజరీకి మెయిల్ చేసిందన్నవార్తలు వచ్చాయి.నిజంగా ఎస్ ఆర్ హెచ్ ఆరోపణల్లో వాస్తముండి..హెచ్ సీఏ టార్చర్ పెడుతుంటే.. ఎస్ ఆర్ హెచ్ హోమ్‌గ్రౌండ్‌ను వీడే అవకాశం ఉంది. ఇదే జరిగితే.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు పెద్ద దెబ్బ. ఇది కేవలం క్రికెట్ సమస్యగానే కాదు..హైదరాబాద్ ఇమేజ్‌పైనా ప్రభావం ఉండే అవకాశం ఉంది. ఎఖఒ జట్టును కోల్పోవడం అంటే అటు ప్రభుత్వానికి.. హెచ్ సీఏ సామర్థ్యానికి పెద్ద తలవొంపే. ఎ హబ్‌గా పేరున్న హైదరాబాద్‌కు ఇది బిగ్ బ్లండర్ మెస్టేక్. ఎస్ ఆర్ హెచ్ ఈ విషయాన్ని బీసీసీఐ తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పింది. బోర్డు జోక్యం చేసుకుంటే, హెచ్ సీఏ పై కఠిన చర్యలు తీసుకోవచ్చు. లేకపోతే ఎస్ ఆర్ హెచ్ కి తాత్కాలికంగా విశాఖపట్నం వంటి వేరే వేదికను కేటాయించవచ్చు.అందుకే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఎస్ ఆర్ హెచ్ కు మద్దతుగాహెచ్ సీఏ కు వార్నింగ్ ఇచ్చారు. ఫ్రీ పాసుల విషయంలో సన్ రైజర్స్‌ను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్ సీఏ పై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ సర్కార్ సీరియస్ కావడంతో.. హెచ్ సీఏ ఓ సుదీర్ఘ వివరణ ఇచ్చింది. హెచ్ సీఏ పై గతంలోనూ అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. విద్యుత్ బిల్లుల విషయంలోనూ వివాదాల్లో చిక్కుకుంది. ఇప్పుడు ఫ్రీపాస్ వివాదం. మరి ఈ వివాదం ఎటు తిరిగి ఎటు పోతుందోనన్న ఆందోళన అటు క్రికెట్ అభిమానుల్లో కనిపిస్తోంది. మరి చూడాలి..ఇష్యూ చినిగి చాటవకుండా..నాలుగు గోడలమధ్యే పరిష్కారమవుతుందా.. అన్నది.

# జూన్ వరకు భగభగలే..

హైదరాబాద్ : ఎయిర్ ఫ్రయర్.. 'నూనె'తో పనిలేకుండా ఫ్రై చేసి పెట్టే విద్యుత్ పరికరం. ఆరోగ్యం కోసం ఈ మధ్య చాలా మంది దీన్ని వినియోగిస్తున్నారు. ఇది మనం నిర్ణయించిన ఉష్ణోగ్రతలో వేడి గాలిని ఉత్పత్తి చేస్తుంది. ఆ గాలితో లోపలి వస్తువులు వేగిపోతాయి. అంటే మరిగే నూనె అవసరం లేకుండానే కూరగాయలైనా.. మాంసాహారమైనా 'ఫ్రై' అయిపోతుందన్నమాట. ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే.. భారతదేశం ఓ 2-3 నెలల పాటు ఎయిర్ ఫ్రయర్ గా మారిపోనుంది. వినడానికి అతిశయోక్తిలా ఉన్నా.. వాతావరణ శాఖ హెచ్చరికలు అచ్చంగా అలాగే ఉన్నాయి. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ అధికారులు. ఈ వేసవిలో ముఖ్యంగా ఏప్రిల్ - జూన్ మధ్య కాలంలో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు. దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లో కొన్ని చోట్ల మాత్రం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు.ఏప్రిల్ ? జూన్ మధ్య కాలంలో హీట్ వేవ్ (వేడి గాలులు) పరిస్థితులు సాధారణం కంటే ఎక్కువ సంఖ్యలో తలెత్తుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ పరిస్థితి దేశంలోని ఉత్తర, తూర్పు, మధ్య ప్రాంతాలతో పాటు వాయువ్యంలో మైదాన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వేసవిలో వడగాలులు సహజమే. అయితే వడగాలులు తలెత్తే పరిస్థితులు రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నదే ఆందోళన కలిగించే అంశం.హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యే రాష్ట్రాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కూడా ఉన్నాయి. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, చత్తీస్‌గఢ్తో పాటు ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడు ఉన్నాయి. ఏప్రిల్ నెలలో పూర్తి దక్షిణాన ఉన్న కొన్ని ప్రాంతాలు, వాయువ్య దిశలో ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశమంతటా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఎఓఆ హెచ్చరిస్తోంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం సగటు కంటే ఎక్కువగా ఉంటాయని వెల్లడించింది.వేసవిలో ఎయిర్ ఫ్రయర్‌ను తలపించనున్న భారతదేశంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరగనుంది. గత ఏడాది



దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయి మార్కు 250 గిగావాట్లను దాటింది. గత ఏడాది మే 30న ఇది సంభవించింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఇది 6.3% అధికం. ఈ లెక్కన ఈ ఏడాది ఇంతకు మించిన విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోక తప్పదని వాతావరణ శాఖ హెచ్చరికలను బట్టి అర్థమవుతోంది.ఓవైపు వాతావరణ శాఖ వేడి గాలులు, గరిష్ట ఉష్ణోగ్రతల గురించి హెచ్చరిస్తుంటే.. మరోవైపు సెంట్రల్ వాటర్ కమిషన్ దేశవ్యాప్తంగా జలాశయాల్లో నీటి నిల్వలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అసలు సిసలు వేసవి మొదలుకాక ముందే దేశంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు నిండుకునే పరిస్థితికి చేరుకున్నాయి. దేశంలోని 150 ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు వాటి మొత్తం సామర్థ్యంలో 45%కు పడిపోయాయి. మునుపటి ఏడాది కంటే చాలా దిగువకు నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. రుతు పవనాలు ప్రారంభమై దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిస్తే తప్ప రిజర్వాయర్లలోకి కొత్తగా నీరు వచ్చి చేరే పరిస్థితులు లేవు. హిమాలయ నదుల్లో వేసవిలో మంచు కరగడం ద్వారా నీటి లభ్యత ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతుంది. కానీ మధ్య భారతం నుంచి దక్షిణాది వరకు ఉన్న నదులన్నీ వర్షాధారమైనవే. వాటిని ఆధారం చేసుకుని నిర్మించిన జలాశయాల్లో నీటి నిల్వలు పెంచే అవకాశం లేదు. ఒకవేళ దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తయి ఉంటే.. ఈ పరిస్థితిని నివారించేందుకు ఆస్కారం ఉండేదని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇప్పుడు దక్షిణాది నగరాల్లో నీటి కొరత సమస్య తప్పేలా లేదు.

# ఇంకా ఉంది

## బీజేపీ ఛీఫ్ విషయంలో..ఆచి తూచి అడుగులా...

హైదరాబాద్ : వడపోత కంప్లీట్ అయింది. ప్రకటన రావడమే ఆలస్యం అన్నంత ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక సైలెంట్‌మోడ్‌లోకి వెళ్లిపోయింది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి.. పొలిటికల్ పిక్చర్‌ను తలపిస్తోంది. ఆల్మోస్ట్ స్టేట్ చీఫ్ సెలెక్షన్ కంప్లీట్ అయిందని.. ఏ క్షణమైనా కాషాయ రథసారధి ఎంపికపై ప్రకటన రావొచ్చని అందరు అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో ట్విస్ట్ ఇచ్చేలా ఉందట బీజేపీ అధిష్టానం.

తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక విషయంలో ఆరునెలల పాటు సైలెంట్‌గా ఉండటమే బెటర్ ఆప్షన్‌గా భావిస్తుందట హైకమాండ్.తెలంగాణ బీజేపీ పెద్దల మౌనం వెనుక రీజన్ లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో పాత నేతలు, కొత్తగా వచ్చిన నేతలు, దూకుడుగా వ్యవహరించే లీడర్స్..ఇలా రకరకాల ఈక్వేషన్స్‌తో గ్రూపులు కట్టుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవి ఫలానా క్వాలిటీస్ ఉన్నవారికే ఇవ్వాలని ఓ వర్గం చెబుతుంటే.. క్వాలిటీస్ కాదు సీనియారిటీ ఇంపార్టెంట్ అన్నది మరోవర్గం వాదనట.ఇలా నేతలు ఎవరికి వారే తమ ప్రాధాన్యతల్ని కొత్త అధ్యక్ష పదవి మీద రుద్దే ప్రయత్నం చేయడంతో అసలేం జరుగుతోందో అర్థంకాని డైలమాలో పడిపోయిందట బీజేపీ హైకమాండ్. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి బీజేపీ అధ్యక్షుడి బాధ్యతల్ని అప్పగిస్తే.. మిగతా వర్గాలు అలకబూనడంతో పాటు అసంతృప్తి జ్వాలలు రగిల్చే అవకాశం ఉందని ఢిల్లీ పెద్దలు అనుమానిస్తున్నారట.నిజానికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపై హైకమాండ్ ఆరు నెలలుగా కసరత్తు చేస్తోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, రామచందర్ రావు లాంటి నేతల పేర్లను పరిశీలించారు. ఎవరికి పార్టీ పగ్గాలు అప్పగిస్తే బీజేపీకి మైలేజ్ వస్తుందోనని బీజేపీ హైకమాండ్ అభిప్రాయసేకరణ కూడా చేసింది. ఈ క్రమంలో పార్టీలో ఎక్కడా ఏకాభిప్రాయం లేదనే విషయం అధిష్టానికి స్పష్టంగా అర్థమైంది. కొత్తగా వచ్చినవారికి చీఫ్ బాధ్యతలు ఇవ్వకూడదని పాత వర్గం ఇప్పటికే అల్టిమేటం జారిచేసిందని సమాచారం.మరోవైపు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నావారు సైతం హైకమాండ్ ముందు రకరకాల కండీషన్స్ పెట్టారని తెలుస్తోంది. గతంలో బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరును ముందుగా పరిశీలించారట కమలం పెద్దలు. ఐతే తనకు తెలంగాణ పగ్గాలు అప్పగిస్తే కేంద్ర మంత్రిపదవిని తొలగించవద్దని బండి సంజయ్ కండీషన్ పెట్టారని కమలం ఆఫీస్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి రెండు పదవులు ఇస్తే ఎలా అనే ఆలోచనలో పడిందట బీజేపీ హైకమాండ్.

ఇక మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరును సైతం పరిశీలించారు అధిష్టానం పెద్దలు. ఐతే తనను 2028 చివర్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు అధ్యక్షుడిగా కొనసాగించాలని ముందే చెప్పేశారట ఈటల. అందుకే ఈటల విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది.

ఇదే సమయంలో మరికొందరి పేర్లను తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పరిశీలించినా మెజార్టీవర్గాల నుంచి ఏకాభిప్రాయం రాకపోవడంతో వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఇలా తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక హైకమాండ్‌కు కత్తిమీద సాములా మారిందట. కాస్త టైమ్ తీసుకొని రథసారధిని ఎంపిక చేయడమే బెటర్ ఆప్షన్ అనుకుంటుందట బీజేపీ అధిష్టానం. మరికొన్నాళ్లు అధ్యక్షుడి ఎంపికను వాయిదా వేసి, ప్రస్తుతం బీజేపీ చీఫ్‌గా ఉన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డినే కొనసాగిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నారట బీజేపీ పెద్దలు.వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. గ్రేటర్ ఎన్నికలకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని నియమించాలనే డెసిషన్‌కు వచ్చినట్లు సమాచారం. ఐతే అప్పటిలోగా తెలంగాణ బీజేపీలో ఉన్న గ్రూపులు, వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావాలనేది బీజేపీ పెద్దల ఆలోచనగా తెలుస్తోంది.

# రోడెక్కనున్న క్రషర్ల యజమానులు

కరీంనగర్ : కరీంనగర్లో స్టోన్ క్రషర్ యూనిట్ల మూతపడే పరిస్థితికి వచ్చాయి. రోడ్డు, భవనాల నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుంచి బిల్లుల బకాయిలు పేరుకుపోతుండటంతో కంకర రాయి సరఫరా చేసిన స్టోన్ క్రషర్ యూనిట్లకు బకాయిలు కోట్లకు చేరుతున్నాయి. దీంతో క్రషర్లు నడపలేక చాలామంది లీజుకి ఇస్తున్నారు. దీనికి తోడు ప్రైవేట్ నిర్మాణాలు నెమ్మదించడంతో క్రషర్లలో కంకర గుట్టలుగా పేరుకుపోతున్నది. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని క్రషర్ల యాజమాన్యాలు కోరుతున్నాయి.కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ విస్తరించి ఉంది. కొత్తపల్లి మండలం ఆసిఫ్నగర్, ఖాజీపూర్, ఎలగందుల, నాగుల మల్యాల, గంగాధర మండలం ఒద్యారం తదితర గ్రామాలు ఈ పరిశ్రమకు కేంద్ర బిందువుగా మారాయి. తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం తదితర మండలాల్లోనూ గ్రానైట్ సంస్థలు విస్తారంగా ఉన్నాయి. గ్రానై ఆధారపడి కటింగ్, పాలిషింగ్ ఇండస్ట్రీ జీవం పోసుకుంది. అయితే, ప్రస్తుతం కటింగ్, పాలిషింగ్ యూనిట్లు కూడా నష్టాల ఊబిలో చిక్కుకుంటున్నాయి. చాలాయూనిట్లు నడవడం లేదు. కరీంనగర్కు కూతవేటు దూరంలో ఉన్న ఆసిఫ్నగర్, ఎలగందుల, ఖాజీపూర్ గ్రామాల్లో ఈ కటింగ్, పాలిషింగ్ ఇండస్ట్రీ విస్తరించింది. ఈ ప్రాంతంలో దాదాపు 291 పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడి గ్రానైట్కు ఇతర రాష్ట్రాలతోపాటు చైనా వంటి దేశాల్లోనూ డిమాండ్ ఉంది. ప్రస్తుతం చైనాకు ఎగుమతి తగ్గడం ఆందోళన కలిగిస్తున్న అంశం. గ్రానైట్ పరిశ్రమ ఆధారంగా 31 స్టోన్ క్రషర్ పరిశ్రమలు వెలిశాయి.

వీటి ద్వారా సుమారు 500 మంది ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం స్టోన్‌క్రషర్ యూనిట్లు కూడా నడవలేని స్థితికి చేరుకొంటుండటం ఆందోళన కలిగిస్తున్న అంశం.బకాయిలు పేరుకు పెరుకుపోవడం, గృహ నిర్మాణాలు తగ్గడం, రోడ్డు తదితర వనులు తగ్గడంతో స్టోన్ క్రషర్ లను నడపలేకపోతున్నాం. ఈ పరిశ్రమని నమ్ముకున్న వారికి కష్టాలు ఎదురవునున్నాయి. తమని ప్రభుత్వం ఆదుకో వాలి, ఈ పరిశ్రమపై ఆధారపడ్డ వారిని ప్రోత్సహించాలి.

# గ్రామాల్లో పర్సంటేజీల పంచాయితీలు

మహబూబ్ నగర్ : పంచాయతీలలో పక్కగా రోడ్ల తో పాటు ఇతర నిర్మాణాలను పక్కాగా కాంట్రాక్టర్లతో చేపించేందుకు ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయ డం జరిగింది. కాగా అధికార యంత్రాంగం ఆ శాఖ ఎందుకు ఉందో అనే విషయాన్ని మర్చిపోయినట్లు కనిపిస్తుంది.ప్రతి పనికి ఓ పర్సెంటేజీ అధికారి హోదాన్ని బట్టి అంతర్లింగానే పర్సంటేజీల పర్వం కొనసాగు తుందని ఆరోపణలు బలంగా ఉన్నాయి. పనులు చేయించడంలో పర్సంటేజీలు తీసుకుంటున్నట్లు ఆధారాలు లేకపోయినప్పటికీ కాంట్రాక్టర్లు చేస్తున్న పనులను చూస్తే పర్సంటేజ్ లో ఉన్నందుకే ఈ పనులు ఇలా నాసిరకంగా ఉన్నాయని ఆలోచన మనకు తప్పదు.నిబంధనలో 100% పాటించకపోయిన పరవాలేదెమో కనీస నిబంధనలు పాటించిన వేసిన సిసి రోడ్లతోపాటు నిర్మించిన బిల్డింగులు కూడా నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. నామమాత్రంగా పర్యవేక్షణ చేయడం ద్వారా నిర్మాణంలో నాణ్య త లోపిస్తుంది. అధికారులు పర్యవేక్షణ తగ్గింది.. పనులు చేయకంటే ముందే ఆ పనులకు ఉపయోగిస్తున్న సిమెంటు, కంకర, ఇసుకలతో ట్యూబ్ టెస్ట్ చేయువలసి ఉం టుంది.దాదాపు 15 రోజులపాటు ఈ టెస్ట్ కి సంబంధించి పూర్తిస్థాయిలో పరిశీలన చేసిన తర్వాత 80 క్వాలిటీ ఉన్నట్లు తేలాలి. అప్పుడే నిర్మాణానికి ఉపయోగించే ముడి సరుకు ఉపయోగించి నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉంటుంది. కాగా అవేవి ఇక్కడ పట్టవు. అధికారులకు ఈ టెస్టులు చేయడమే మర్చిపోయారు..కేవలం నమామాత్రంగా పర్యవేక్షణ చేస్తూ పనులు చేశారా ? బిల్లులు మంజూరు చేసామా ? మళ్లీ కొత్త పని వచ్చిందా మరో కాంట్రాక్టుకు ఇచ్చామా ? అది పూర్తయిందా ? ఈ విధానంతోనే యేండ్ల తరబడి సిసి రోడ్లతో పాటు వివిధ బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్నాయి.

అసలు నిబంధనలు ఎందుకు ఉన్నట్టు...?

ఒక్క క్షణం ఆలోచించండి... ప్రతినెల ఒక సామాన్యుడు నల్ల బిల్లు కట్టకుంటే ముక్కు పిండి వసూలు చేస్తున్న అధికార యంత్రాం గం కోట్లాది రూపాయలు దుర్యోగం అవుతున్న ఎందుకు నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుందో ఆలోచించండి. తప్పు ఎక్కడ జరుగుతుంది ? ఎందుకు జరుగుతుంది..?ఇలా నాణ్యత లేని సిసి రోడ్లు వేసి బిల్లులు మంజూరు చేసి తీరా అది గ్రేస్ పీరియడ్ కాకముందే వేసిన సిసి రోడ్డు పోయినప్పటికీ కూడా సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఉన్నత అధికారులు, సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేస్తేనే ప్రభు త్వం లక్షలను .. ప్రజలు పెట్టుకున్న నమ్మకాలను నిజం చేసే అవకాశాలు మెండుగా ఉంటాయి.

- ఎవరు బాధ్యులు...?

పర్యవేక్షణ చేయవలసిన పంచాయతీరాజ్ శాఖ సిసి రోడ్లతో పాటు ఇతర నిర్మాణ పనులలో అంతంత మాత్రమే పర్యవేక్షణ చేస్తుంది. క్వాలిటీ కంట్రోల్ అనుమతులు కూడా కొన్ని విభాగాలలో ప్రైవేట్ వారికి సైతం ఇవ్వడం జరిగింది. ఎవరి లెక్క వారు తీసుకొని ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తే నష్టపోయేది జనమే.. జనం చెల్లించిన పన్ను రూపకంగా వచ్చిన డబ్బులు.. ఇలా ప్రతి అంశంలోనూ ప్రజలకు నాణ్యతగా అందవలసిన పనులు అందడం లేదని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.నియోజకవర్గంలో ఇటీవల సిసి రోడ్లు వివిధ పనులు వేగవంతంగా జరిగాయి. సంబంధిత అధికారులతో కాంట్రాక్టర్లు పర్సంటేజ్ లకు సంబం ధించి అంతర్లేనంగా గొడవకు దారి తీసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇకనైనా ఉన్నత అధికార యంత్రమైన కనీసం నెలలో ఒక్కసారైనా గ్రేస్ పీరియడ్ పూర్తి చేసుకున్న సిసురులను పరిశీలించి బాధ్యతలపై చర్యలు తీసుకుంటే వేస్తున్న రోడ్లు నాణ్యతగా వేసే అవకాశం ఎంతైనా ఉంటుందని ప్రజలు చెబుతున్నారు. శాఖ పరిధిలో సిసి రోడ్లు, వివిధ బిల్డింగ్ నిర్మాణం చేపట్టినప్పటికీ ఎక్కడ కూడా కాంట్రాక్టర్ నుంచి పర్సెం టేజీలు తీసుకునే పరిస్థితి లేదు. ప్రతి విషయంలోనూ పారదర్శకంగా ముందుకు సాగుతున్నాం. నా పరిధిలో ఒక ఫైల్ కూడా పెండింగ్ పెట్టను. అలా పెడితే పర్సంటేజ్ కోసమే ఆపినట్లు తెలుస్తుంది.నా కింది స్థాయి అధికారులుఎవరైనా ఎక్కడైనా ఇబ్బందులు పెడితే నా దృష్టికి రాలేదు. అలా వస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కాంట్రాక్టర్ నుంచి పర్సంటేజ్ తీసుకొని పనులు నాణ్యత లేకుండా చేయవలసిన అవసరం లేదు. ప్రతి పనిలోనూ నాణ్యతను పాటిస్తున్నాం.-నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ, మహబూబ్ నగర్ జిల్లా

## విద్యార్థులపైన,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న

# అణచివేతను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బీఆర్ఎస్ యువజన విభాగం చొప్పదండి నియోజకవర్గం ఉపాధ్యక్షులు భక్తు విజయ్ కుమార్**

చొప్పదండి : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీ ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు భక్తు విజయ్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భక్తు విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అని తెలిపారు. తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతులు సాధించుకుంది, అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారని తెలిపారు.దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇదని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పదని తెలిపారు.ఈమధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు.ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం చేస్తున్నదని తెలిపారు.వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు.గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగిందని తెలిపారు.భారత దేశంలోని ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయని తెలిపారు.పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే అని తెలిపారు.

పశ్చిమ హైదరాబాదులో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుందని తెలిపారు.

ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారని తెలిపారు. ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేయాలని అడుగుతున్నారని తెలిపారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించిందని కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చిందని తెలిపారు.కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఈ ప్రభుత్వంకి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నారు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు.

ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారని తెలిపారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని 45000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అడ్డమొచ్చిన విద్యార్థులను, ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించిన ప్రభుత్వం తెగబడుతున్నదని తెలిపారు.

అక్కడ బుల్డోజర్లు చేస్తున్న కార్యక్రమాలు, అక్కడ ఉన్న వన్య ప్రాణులు అరుస్తున్న విజువల్స్ మీకు కనిపిస్తలేదా? అని ప్రశ్నించారు.




## ఎన్‌హెచ్ నిర్బంధనకు అనుమతి ఇవ్వండి..!

**వేద న్యూస్, మడికొండ :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారిలోని మడికొండ రాంపూర్ గ్రామాల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ నిర్మూలనకై అఖిల పక్షం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేది సోమవారం జాతీయ రహదారి నిర్బంధనకు కార్యాచరణ రూపొందించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్ల నుండి మడికొండ డంపింగ్ యార్డ్ కు వచ్చే చెత్త వాహనాలను మడికొండలోనికి రానివ్వకుండా అడ్డుకోవడానికి జాతీయ రహదారిని నిర్బంధించడానికి పర్మిషన్ కొరకై మడకొండ సిఐ పుల్యాల కిషన్‌కి కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్రాధికార ప్రతినిది గడ్డం మహేందర్, బీఆర్ఎస్ నాయకులు జాంబవ సంఘం మాజీ అధ్యక్షులు రాసమల్ల వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకులు అరూరి తిరుపతి, పరావస్తు రఘు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి బార్ అసోసియేషన్లో త్రిముఖ పోటీ

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి:**



మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి మొదటి రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేసినట్టు ఎన్నికల అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామిలు ప్రకటించారు. 2025-26 కార్యవర్గం కోసం ఎన్నికలు నిర్వహిస్తుండగా ఏప్రిల్ 3, మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరిగిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఉపసంహరణ కోసం నాలుగవ తేది వరకు గడువు ఉందని, 7 వ తేది సోమవారం మొత్తం 137 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కుని వినియోగించుకుంటారన్నారు. కాగా, ఉపాధ్యక్ష పదవికి ముగ్గురు, ప్రధాన కార్యదర్శికి, సంయుక్త కార్యదర్శికి, క్యాషియర్ కి, స్పోర్ట్స్ కార్యదర్శికి ఇద్దరు చొప్పున నామినేషన్లు వేశారు. ప్రెసిడెంట్ పదవికి నామినేషన్లు వేసిన వారిలో తాజా మాజీ అధ్యక్షుడు వరుసగా 4 సార్లు గెలువగా, కంతి మోహన్ రెడ్డి గతంలో వరుసగా 3 సార్లు గెలుపొందారు. పుప్పాల భానుమర్తి మొదటిసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ప్రెసిడెంట్ పోర్ట్ పోలియోతో పాటు ఈసారి మిగతా విభాగల్లో కూడా ఎన్నికలు ఆశక్తికరంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## మెట్టుగుట్టపై శ్రీరామనవమి ఉత్సవాల ప్రత్యేక పూజలు

**వేద న్యూస్, మడికొండ :**

ఓరుగల్లు మహా నగరంలో అతి ప్రాచీనమై, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానములలో ఈ నెల 2వ తేది నుండి 10వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కొట్టడం, మంత్రపుష్పం, తీర్థ గోష్టి, సాయంత్రం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి సహస్ర నామార్చనలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 64 డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికా నరోత్తం రెడ్డి దంపతులు, కుందూరు విజయ నరోత్తం రెడ్డి దంపతులు ప్రతీ సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా శ్రీ స్వామి వారికి కళ్యాణ వస్త్రాలు, అర్చక సిబ్బందికి దీక్షా వస్త్రాలు సమర్పించారు. తదుపరి ఏ.వెంకట రెడ్డి శ్వేత దంపతులు శ్రీ స్వామి వారికి మధు పర్కాలు(వస్త్రాలు) సమర్పణ చేశారు. 4వ తేదీ శుక్రవారం రోజున ఉదయం మూల మూర్తికి పంచామృత అభిషేకం చేయడం తదుపరి శ్రీ స్వామి వారిని పెండ్లి కుమారుడిని చేయుట సాయంత్రం లక్ష్మి సహస్ర నామార్చన కార్యక్రమాలు జరుగునని, కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.శేషు భారతి, అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, రాజరాజేశ్వర సేవ సమితి భక్త బృందం, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 13 తులాల బంగారం.. 20 తులాల వెండి అపహరణ

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



మెట్ పల్లి పట్టణంలోని సాయిరాంనగర్ కాలనీలో బుధవారం దొంగలు ఓ ఇంటి తాళం పగులగొట్టి 13 తులాల బంగారం, 20 తులాల వెండి ఎత్తుకెళ్లారు. మెట్పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సాయిరాంనగర్ కాలనీకి చెందిన ఎల్దాస్ శ్యామల అనే ఉద్యోగి తన బంధువుల దగ్గరికి వెళ్లి తిరిగి బుధవారం సాయంత్రం ఇంటికి రాగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న 13 తులాల బంగారం, 20తులాల వెండి చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించింది. సంఘటన స్థలాన్ని మెట్ పల్లి డీఎస్పీ రాములు, సీఐ అనిల్ కుమార్లు పరిశీలించి క్లూస్ టీంతో వివరాలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



## సెక్రటేరియట్ ముందు చెరువును తలపించిన రహదారి

**వేద న్యూస్, హైదరాబాద్**

హైదరాబాద్ నగరంలో గురువారం సుమారు గంటపాటు వర్షం దంచి కొట్టింది. భారీగా కురిసిన వర్షానికి తెలంగాణ సెక్రటేరియట్ ముందు రహదారులు చెరువును తలిపించాయి. రహదారులపై భారీగా నీరు చేరడంతో అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# 3 రోజులు దబిడి దిబిడే..

**వేద న్యూస్, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 22 జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. అంతేకాదు.. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు వెళ్లొద్దని స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం.. ఉపరితల ఆవర్తనం మరాఠ్వాడా, దానిని ఆనుకుని ఉన్న మధ్య మహారాష్ట్ర ప్రాంతంలో సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడింది. తూర్పు గాలులలో ద్రోణి ఈ రోజు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి ఉపరితల ఆవర్తనం మీదుగా నైరుతి మధ్యప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడింది. ఉత్తరాంధ్ర తీరం, దానికి సమీప ప్రాంతాల్లో మరో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడింది. వీటి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం నుంచి మూడు రోజుల పాటు వర్షాలు పడుతాయని పేర్కొంది. తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు, వడగళ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

భారీ వర్ష సూచన నేపథ్యంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అరెస్ట్ జారీ చేసింది. ఉత్తర తెలంగాణాలోని పలు జిల్లాలకు ఈరోజు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల వద్దకు వెళ్ళే రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పిడుగులు పడే సమయంలో కరెంట్ పోల్స్‌కి దూరంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల , నిజా మాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ నారాయణ్ పేట్, మహబూబ్నగర్ జిల్లాలకు నేడు ఆరెం అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ.. శుక్రవారం 2 జిల్లాలకు యెల్లో అలర్ట్స్ జారీ చేసింది. అదే సమయం హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అవస ముంటేనే బైటకు రావాలని స్పష్టం చేశారు అధికారులు.

గురువారం నాడు తెలంగాణ వ్యాప్తంగా ఆయా జిల్లా వర్షం దంచికొట్టింది. పలు చోట్ల భారీ ఈదురు గాలు వీయడంతో చెట్లు కూలిపోయాయి. భారీ వర్షం కారణం ఇళ్ల గోడలు కూలిపోయాయి. పిడుగుపాటుకు పలువు ప్రాణాలు కోల్పోయారు. ఇక హైదరాబాద్‌లోనూ భా వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీం భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనదారులు తీ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని చోట్ల చెట నేలకొరిగాయి. మరో మూడు రోజుల పాటు నగరం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శా అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ రైతు ప్రభుత్వం: ఎమ్మెల్యే బిఎల్ఆర్

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం మార్కెట్ కమిటీ యార్డు నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అవంతి పురం (1,2,3)లో సన్న బియ్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి సెంటర్స్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ధాన్యం కొను గోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నూతనంగా ఐకెపి సెంటర్స్ ప్రారంభించడం జరుగుతుం ద న్నారు. అలాగే రైతులకు గిట్టుబాటు అందించడంతో పాటు రూ.500 బోనస్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని అన్నారు. దేశంలోనే మొట్ట మొదటి సారి 2 లక్షల రూపాల రుణమాఫీ చేసి చూపించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు,కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



మెట్‌పల్లి పట్టణంలో కురుమ సంఘం మెట్ పల్లి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఉమ్మడి మాజీ జెడ్పీ చైర్మన్ తులా ఉమా రాజేందర్ కురుమ సంఘం అధ్యక్షులు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడని ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలని అలా అయితే పిల్లలకు ఆయన తెలంగాణ పోరాట ఆయన జీవిత చరిత్ర తెలుస్తుందని అలాగే ట్యాంక్ బండ్ ఆయన విగ్రహము ఏర్పాటు చేయాలని అన్నారు. బడుగు బలహీన పోరాట వీళ్ళు చాకె ఐలమ్మ తదితరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని అలాగే దొడ్డు కొమురయ్య పేరు యూనివర్సిటీకి పెట్టాలని ఆయన జయంతి వేడుకలకు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని కురుమ సంఘ తరపున చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘా గౌరవ అధ్యక్షులు కోట రమేష్,సంఘ అధ్యక్షులు కోట నడిపి సాయన్న, కోరే గంగాధర్, గడ్డం మల్లేష్, సంఘ కమిటీ నాయకులు కోట శ్రీనివాస్, కోట చిన్న నర్సింలు, కోట శివయ్య కోట కుమార్, ఎర్రోళ్ల హనుమాన్లు, గడ్డం చిన్న మల్లేష్, ఎల్లయ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నీరు.. విద్యుత్ వృథా చేయొద్దు : ఏడీఈ

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా, భూగర్భ జలమట్టాలు శీఘ్రంగా పడిపోతున్నాయని, విద్యుత్ వాడకం అనూహ్యంగా పెరుగుతున్నదని కావున రైతులు నీటిని పంటలకు అవసరం ఉన్నంత మేరకే వాడుకోవాలని, ఆటో స్టార్టర్లతో వృథా చేయరాదని మెట్ పల్లి ఏడీఈ మనోహర్ ఒక ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరో రెండు వారాల్లో వరి పంట కోతదశకు చేరుకోనుందని ఎవరైనా రైతులు ఆటో స్టార్టర్లను వినియోగించి అవసరానికి మించి నీటిని తోడడం వలన నీరు వృధాగా కాలువల్లో, వాగుల్లో పడిపోవడం వల్ల అనవసరంగా నీటితో పాటు విద్యుత్ కూడా వృథా అవుతుందని, దానివల్ల భూగర్భ జలమట్టాలు కూడా అడుగంటి పోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రక్రియతో అవసరం ఉన్న రైతులకు నీరు అందకుండా పోతుందని, వారి పంటల పట్ల కూడా సామాజిక బాధ్యత వహించాలని రైతులకు మనవి చేశారు. ఏ ఒక్కరూ కూడా ఆటో స్టార్టర్ వినియోగించవద్దని విజ్ఞప్తి చేశారు. మెట్ పల్లి మల్లాపూర్ సబ్ డివిజన్ పరిధిలో సుమారు 32 వేల వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లు నడుస్తున్నాయని వాటికి నిరంతర ఉచిత విద్యుత్తు ప్రతిరోజు 11.22 లక్షల యూనిట్లు సరఫరా జరుగుతుందని తెలిపారు. 28 సబ్ స్టేషన్ లు, 122 11కెవి ఫీడర్లు, 5 వేల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ ల ద్వారా నాణ్యమైన విద్యుత్ అందించుట కొరకు సిబ్బంది ఎల్లవేళలా వినియోగదారులకు అందుబాటులో ఉండి కృషి చేస్తున్నారని, ఏదైనా సరఫరాలో లోపం తలెత్తితే 1912 కు కాల్ చేయాలని సూచించారు.

## ప్రభుత్వ తీరుపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం..!

మొదటి పేజీ తరువాయి

ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఈ నెల 16కి తదుపరి విచారణను వాయిదా వేసింది. అంతకుముందు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో కూడా మరో సారి విచారణ జరిగిన సంగతి తెలిసిందే. యూనివర్సిటీలో ఉన్న నాలుగోందల ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు వెంటనే ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అంతే కాకుండా అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచిం చింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరడంతో కోర్టు ఈ కేసును వాయిదా వేసింది.

## జీతాలు రేపొస్తాయ్.. మాపొస్తాయ్..!

మొదటి పేజీ తరువాయి

పిల్లలను చదివించుకుంటూ బ్రతుకు వెళ్లదీస్తున్నా పరిస్థితి నెలకొంది. దినసరి కూలీ ప్రాతిపదికన తీసుకున్న కార్మికులలో కొంతమంది భర్త చనిపోయిన మహిళలు ఉన్నారు. పనిచేస్తే వచ్చే కూలీ డబ్బులతోనే ఇల్లు గడిచే పరిస్థితి ఉన్నవారు ఉన్నారు. ఒక సాధారణ దినసరి కూలీ కార్మికుడు నెలల తరబడి రూపాయి కూడా వేతనం రాకపోతే ఏ విధంగా తను, తన కుటుంబం జీవనం కొనసాగించాలో కాస్త కూడా అర్థం చేసుకోని వ్యవస్థ మనది అంటూ పలువురు మండి పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెద్ద మొత్తంలో వేతనాలు వచ్చే అధికారులు, సిబ్బందికి నెలలో కొద్ది రోజులు ఆలస్యంగా జీతాలు పడితేనే చాలా ఇబ్బందులకు గురవుతు ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారు. అలాంటిది ఒక మామూలు దినసరి కూలీ కార్మికుడు నెలల తరబడి జీతం రాకపోతే తను తన కుటుంబం పరిస్థితి ఎంత అధ్వానంగా ఉంటుందో ఆలోచిస్తేనే మనసు చలించిపోతుంది. ఇప్పటికైనా పై అధికారులు కానీ, గ్రామపంచాయతీ అధికారులు కానీ స్పందించి మానవీయ కోణంలో ఆలోచించి కార్మికులకు సంబంధించిన పెండింగ్ వేతనాలను చెల్లించడంతో పాటుగా ప్రతినెల సమయానికి వేతనం అందించి ఆదుకోవాలని కార్మికులు, కార్మిక కుటుంబాలు, నాయకులు కోరుతున్నారు.






Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, W arangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, W arangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073